జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

రోడ్డు నియమావళిని పాటించాలి

మంత్రి ధనసరి అనసూయా సీతక్క

ములుగురూరల్, జనవరి 25 : రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని మంత్రి ధనసరి అనసూయా సీతక్క అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్‌ను ఎంపీ పోరిక బలరాంనాయక్‌తో కలిసి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి రన్‌లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎస్పీ, యువత, అధికారులు యోగాతోపాటు నృత్యాలు చేసి ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో పోలీస్, వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో రాఘవేందర్‌రెడ్డి, రీజనల్ సెంటర్ హెడ్ సవీన్‌రెడ్డి, మేనేజర్ సుధీర్, రిలేషన్ షిప్ మేనేజర్ రామకృష్ణ, సెంటర్ మేనేజర్ మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు. ములుగు జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆన్‌లైన్ గ్రీవెన్స్ విధానాన్ని పూర్తిగా కొనసాగించాలని కోరారు.

30పడకల దవాఖానను పర్మినెంట్ చేయాలని వినతి

మేడారంలో 30పడకల సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని పర్మినెంట్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. ములుగు ప్రజలకు మెరుగైన వైద్యసేవల నిమిత్తం ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలని, మల్లంపల్లి గ్రామంలో పీహెచ్‌సీ కార్యరూపంలోకి తీసుకురావాలని, మినీ మేడారం జాతర జాతర సందర్భంగా సరిపడా మందులు, మౌలిక సదుపాయాలకు మంత్రిని నిధులు కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. డాక్టర్ చంద్రకాంత్, డీఈవో కిరణ్ ఉన్నారు.

ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం

- నేటితో పాలక వర్గం గడువు పూర్తి
- బీఆర్ఎస్ పాలనలో సుందరంగా మారిన భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్లు మాజీలు కాబోతున్నారు. నేటితో పాలకవర్గం గడువు పూర్తి కాబోతున్నది. చివరి సారిగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని పదవీచ్యుతులు కానున్నారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇక నుంచి ప్రత్యేక అధికారి పాలనలో పట్టణం కొనసాగనుంది. మున్సిపల్ కమిషనర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) పర్యవేక్షణలో అభివృద్ధి పనులు కొనసాగుతాయి. జిల్లాలో ఉన్న ఏకైక మున్సిపాలిటీలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలక వర్గం కొనసాగగా సుమారు రూ. 640 కోట్లకు పైగా మున్సిపల్, ఇతర నిధులతో పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగి భూపాలపల్లి సుందర నగరంగా మారింది.

పదేళ్లుగా బీఆర్ఎస్ పాలన

భూపాలపల్లి మున్సిపాలిటీలో పదేళ్లుగా బీఆర్ఎస్ పాలన కొనసాగింది. బండారి సంపూర్ణ, సెగ్గం వెంకటరాణి చైర్‌పర్సన్లుగా వ్యవహరించారు. మొదటి ఐదేళ్లు ఎమ్మెల్యేగా, శాసన సభ స్పీకర్‌గా సిరికొండ మధుసూదనాచారి, అనంతరం ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి మున్సిపల్ నిధులతో పాటు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేశారు. మధుసూదనాచారి హయాంలో రూ. 43.58 కోట్ల మున్సిపల్ నిధులతో పాటు అదనంగా సుమారు రూ.330 కోట్లతో అభివృద్ధి పనులు చేశారు. అనంతరం గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా రూ.103.25 కోట్ల మున్సిపల్ నిధులతో పాటు అదనంగా రూ. 207 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.

మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి

భూపాలపల్లి పట్టణాన్ని పదేళ్లలో సిరికొండ మధుసూదనాచారి, గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో చైర్‌పర్సన్‌లు బండారి సంపూర్ణ, సెగ్గం వెంకటరాణి మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేశారు. పట్టణంలో ఉన్న సింగిల్ రోడ్డు ను నాలుగు లేన్ల రోడ్డుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. అంబేద్కర్ చౌక్ నుంచి కేటీకే-2 ఇంక్లైన్ వరకు, గణేశ్ చౌక్ నుంచి కాశీంపల్లి వరకు, మంజూర్‌నగర్ నుంచి పిల్లోనిపల్లి వరకు రోడ్డు విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. 2 ఇంక్లైన్ వరకు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, బృహత్ పట్టణ ప్రకృతి వనం, పార్కుల అభివృద్ధి, కూరగాయల, మాంసం మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మినీ స్టేడియం, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, ఓపెన్ జిమ్‌లు, మున్సిపల్ భవన నిర్మాణం, బీసీ కాలనీ ప్రత్యేక అభివృద్ధి ఇలా మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు జరుగగా పదేళ్లు ఎమ్మెల్యేలు ప్రత్యేక నిధులతో జిల్లా పోలీస్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, వంద పడకల ఆసుపత్రి, మెడికల్ కళాశాల, ఆయుష్ ఆసుపత్రి భవనాలు, జయశంకర్ పార్కు, ఎకో పార్కు, సింగరేణి క్వార్టర్లు, అంబేద్కర్ భవన్, దివ్యాంగుల ఆశ్రమ భవనం, ఇలా చెప్పుకుంటూ పోతే పట్టణంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయి.

మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..

భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధు

కృష్ణకాలనీ, జనవరి 24 : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీసిద్ధు అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర సహకారంతో మున్సిపాలిటీలో 70 నుంచి 80 శాతం వరకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లు కరోనాతో వృథా అయిందని, తద్వారా 20 శాతం పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పట్టణ ప్రగతితో మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తయారు చేశామన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ కౌన్సిలర్లు సైతం గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే గండ్ర సహకారంతో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజుతో పాటు బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ వార్డులకు గండ్ర నిధులు ఇచ్చి వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్, మెప్మా పీడీ రాజేశ్వరి పాల్గొన్నారు.

మేకల మందలోకి వచ్చిన కొండ గొర్రె పిల్లలు

మంగపేట, జనవరి 25 : అడవిలోకి మేతకు వెళ్లిన మేకల మందతో కలిసి రెండు గొర్రె పిల్లలు గ్రామంలోకి వచ్చాయి. కోమటిపల్లికి చెందిన ఓ మేకల కాపరి శుక్రవారం జీవాలను మేతకోసం అడవికి తోలుకెళ్లాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా రెండు కొండ గొర్రె పిల్లలు మేకల మందతో కలిసి వచ్చాయి. కాగా, మండల అటవీ అధికారులకు విషయం తెలియడంతో వారు శనివారం వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి సంరక్షణ కోసం హనుమకొండ హంటర్‌రోడ్డులోని కాకతీయ జూలాజికల్ పార్క్‌కు తరలించినట్లు ఇన్‌చార్జి ఎఫ్ఆర్‌వో అశోక్, డీఆర్‌వో కోటేశ్వర్ తెలిపారు. వీరి వెంట ఎఫ్‌బీవోలు ప్రశాంత్‌కుమార్, రవీన్, బేస్ క్యాంపు సిబ్బంది ఉన్నారు.

టాబ్లెట్లు వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వెంకటాపురం(నూగూరు), జనవరి 25 : టాబ్లెట్లు వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వాడగూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు(46) కొంతకాలంగా అనారోగ్య సమస్యతోపాటు బాధపడుతున్నాడు. అతని భార్య అంజలికి సైతం అనారోగ్య సమస్య రావడంతో మనస్తాపానికి గురై ఈ నెల 23న మండల కేంద్రంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. బెస్తగూడెం గ్రామ శివారులోని రోడ్డు పక్కన అటవీ ప్రాంతంలో టాబ్లెట్లు వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతిరావు మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని మరొకరు..

రేగొండ, జనవరి 25 : మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొడ్డుల సదయ్య (60) శనివారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సదయ్య కొన్నేండ్లుగా భూమి, అనారోగ్య సమస్యలతో బాధపడేవాడన్నారు. దవాఖానలకు వెళ్లినా ఫలితం లేక పోవడంతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఫారెస్టు కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

గోవిందరావుపేట, జనవరి 25 : మండలంలోని పస్రా ఫారెస్టు రేంజ్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సర్వే నంబర్ 175లో 2వేల ఎకరాలు రెవెన్యూ భూమి, సర్వే నంబర్ 95లో 30ఎకరాలు, 41లో 183 ఎకరాల భూమికి 7వ విడుత భూ పంపిణీలో గత ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ భూముల్లో రైతులు బోర్లు వేసుకోకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఫారెస్టు అధికారుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం

వెంకటాపూర్, జనవరి 25 : రామప్ప దేవాలయం ముందు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, టార్చ్ సంస్థల ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సందర్శనకు డోర్నకల్ నుంచి వచ్చిన విద్యార్థులు, పర్యాటకులతో కలిసి, పర్యాటకశాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ, కేంద్ర పురావస్తు శాఖల సిబ్బందితో కలిసి దేవాలయం ముందు నుంచి గొల్లగుడి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో సేవా టూరిజం, కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సూర్యకిరణ్, రామప్ప కో ఆర్డినేటర్ కుమారస్వామి, టూరిజం గైడ్స్, టార్చ్ సంస్థ వలంటీర్స్, పర్యాటకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెస్ట్ ఎలక్టోరల్‌గా తహసీల్దార్‌కు అవార్డు

ములుగురూరల్, జనవరి 25 : ములుగు తహసీల్దార్ విజయ్‌భాస్కర్ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టిస్ అవార్డును శనివారం రవీంద్రభారతిలో అందుకున్నారు. జిల్లాకు చెందిన తహసీల్దార్ అవార్డు తీసుకోవడంపై తోటి అధికారులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 25 : విద్యాప్రమాణాలను పాటిస్తూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని కొత్తగూడెం జీఎం ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. శనివారం భూపాలపల్లి సింగరేణి పాఠశాలను ఆయన సందర్శించారు. ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లిష్ ఒలింపియాడ్‌లో డిస్ట్రిక్ సెకండ్ లెవల్ సాధించి, స్టేట్ లెవల్‌కు అర్హత సాధించిన జీ హర్షవర్ధన్, సీఎం కప్ క్రీడా విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన వీ సాయి వెంకటవర్షిత్, సీహెచ్ రిష్యంత్, వీ చైత్రను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని, మార్గ నిర్దేశకంగా ఉంటూ స్కూట్ గైడ్స్, క్రీడా విభాగం బలింపియాడ్ విభాగం, తదితర రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. కరస్పాండెంట్ కే మారుతి, ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, జనవరి 25: భూపాలపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి టీ శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 80 సీట్లు, 6వ తరగతిలో 40, 7వ తరగతిలో 4, 8వ తరగతిలో 15 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. మైనార్టీ కోటాలో ఫస్ట్ కం ఫస్ట్ బేసిస్ అడ్మిషన్, నాన్ మైనార్టీ కోటాలో లక్కీ డీప్ ద్వారా సీట్ల భర్తీ జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థులు tmreis.telangana.gov.inద్వారా ఫిబ్రవరి 28లోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు భూపాలపల్లి జిల్లా అల్ప సంఖ్యాకవర్గాల సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పీఎస్‌లను తనిఖీ చేసిన ఎస్పీ శబరీష్

వాజేడు/వెంకటాపురం(నూగూరు), జనవరి25 : అలుబాక ఔట్ పోస్టు, వెంకటాపురం, పేరూరు, వాజేడు పీఎస్‌ను శనివారం ఎస్పీ శబరీష్ సందర్శించారు. ఆయా స్టేషన్లలో ప్రస్తుతం భద్రతా వ్యవస్థను పరిశీలించారు. స్టేషన్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సైలకు సూచనలు చేశారు. మావోయిస్టు కదలికలపై నిఘాను పెంచాలని, అవసరమైన విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఐ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

భూపాలపల్లి రూరల్/ కృష్ణకాలనీ, జనవరి 25 : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని, అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ చెప్పారు. అధికారులు, సిబ్బంది ఉదయం 8.30 గంటలకు క్రీడా మైదానానికి చేరుకోవాలని సూచించారు. భూపాలపల్లి ఆర్డీవో రవి ఆధ్వర్యంలో ముస్తాబు పనులు నిర్వహించగా అంబేద్కర్ స్టేడియం చుట్టూ టెంట్లు వేసి, భారీ కేడ్లు నిర్మించారు. వేడుకలకు వచ్చిన వీఐపీ, వీవీఐపీ, ప్రజా ప్రతినిధులు, మీడియాకు, పాఠశాల విద్యార్థులకు వేరువేరుగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

కృష్ణకాలనీ : జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా అధికారులు

మంగపేట : సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ములుగు, జయశంకర్ జిల్లాల్లో ర్యాలీలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో నిర్వహించిన ర్యాలీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవహారాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి జయశంకర్ విగ్రహం వరకు ఆర్డీవో రవి ఆధ్వర్యంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి హాజరయ్యారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందాలని యువతకు సూచించారు. భద్రాచలం నియోజకవర్గంలోని వాజేడు మండలం నుంచి ఇద్దరు బీఎల్‌వోలు కే దేవకుమారి, కావిరి బాలచంద్రమూరి, సూపర్‌వైజర్స్ కందమల్ల నాగరాజు అవార్డులకు ఎంపికయ్యారు. వారికి తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- తాత్కాలిక మండల, వర్కింగ్ ప్రెసిండెంట్ల నియామకం

మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

ములుగురూరల్, జనవరి 25 : రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఆమె మండల స్థానిక సంస్థల సమన్వయ, తాత్కాలిక మండల కమిటీల అధ్యక్షుడిగా దేవగిరిపట్నం గ్రామానికి చెందిన సానికొమ్ము రమేశ్‌రెడ్డిని నియమించారు. అబ్బాపురానికి చెందిన ఆకుతోట చంద్రమౌళిని మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ములుగు మండల కోఆర్డినేటర్‌గా ఉన్న పాలెపు శ్రీనివాస్‌ను మల్లంపల్లి మండల ఎన్నికల సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా ప్రకటించారు. నాగజ్యోతి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం చేస్తూనే ప్రభుత్వం అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను సమన్వయ కమిటీ అధ్యక్షులు ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు.

బీఆర్ఎస్ సమన్వయ కమిటీల నియామకం

తాడ్వాయి : మండలంలోని పలు గ్రామాలకు శనివారం స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీలను ఎన్నుకున్నారు. లింగాలలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు పాయం నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కమిటీ సభ్యుడు జాజ చంద్రంతోపాటు సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి హాజరై సమన్వయ కమిటీలు ఎన్నుకున్నారు. లింగాల కమిటీలో చేల సారయ్య, ఊకే సారయ్య, కొమరం రాము, చెన్నూరి వెంకన్న, జన్ను ప్రశాంత్, ఊకె రమేశ్, కుర్సం నారాయణ, చేల సారయ్య, కోటెం సారయ్య, యాప నారాయణ, పిడబోయిన సతీశ్‌ను ఎన్నుకున్నారు. బంధాల సమన్వయ కమిటీ సభ్యులుగా ఊకె నాగేశ్వర్‌రావు, నాలి కాంతారావు, చింత లక్ష్మయ్య, నాలి చిన్న కాంతారావు, కురుసం కాంతారావు, ఊకె మోహనరావు, చేల ఎర్రయ్య, పూనం సారయ్య, యాప మోహనరావు, గుమ్మడి బాబూరావు, గుమ్మడి వినోద్‌ను ఎన్నుకున్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, జాజా చంద్రం, గోపనబోయిన కొమరయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో పెండకట్ల కృష్ణ. చెన్నూరి నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

పట్టా పాస్‌బుక్ పోయినది

★మడికొండ మల్లయ్య, తండ్రి: కనకయ్య, R/o గ్రా॥ పైడిపల్లి, మం॥ పరకాల, జి॥ హనుమకొండ జిల్లా గారి పట్టా పాస్ బుక్ నెం. T22100060446 గలది ఇంటి వద్దనుండి పరకాల బస్టాండ్‌కు వెళుతున్న క్రమంలో పోయినది. దొరికినవారు సంప్ర: 7075567410
NTW-000

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

VEHICLES FOR SALE

HONDA ACTIVA 125CC/NEW/2022 TS24TR7591, HONDA UNICORN 160CC/NEW/2023 TS24H8267, BAJAJ PULSAR NS 200/NEW/2021 TS24F4142, BAJAJ PULSAR 150CC/NEW/2022 TS26G7649, TVS XL 100/NEW/2024 TG24TR0256
KANAKADURGA FINANCE LTD
Cell: 9100068945

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు

వివరాలు వెల్లడిస్తున్న ఓఎస్డీ మహేశ్ బాబాసాహెబ్

ములుగు, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా ఓఎస్‌డీ గీతే మహేశ్ బాబాసాహెబ్ ఎదుట శనివారం మావోయిస్టు పార్టీ సభ్యురాలు లొంగిపోయింది. ఈ మేరకు ఓఎస్‌డీ తన కార్యాలయంలో లొంగిపోయిన మావోయిస్టును చూపించడంతో పాటు వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఊసూరు పీఎస్ పరిధి మల్లంపేట గ్రామానికి చెందిన మడవి మంగ్లీ అలియాస్ నవ్య సీపీఐ మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీకి చెందిన మణుగూరు ఏరియా కమిటీ ఎల్‌జీఎస్‌లో పనిచేస్తున్నదన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోగా కౌరుగుట్ట గ్రామానికి చెందిన బోటి మలిషియా కమాండర్ ప్రోత్సాహంతో మిలిషియా సభ్యురాలిగా చేరి 2018 జనవరి నుంచి 2019 జూలై వరకు పనిచేసిందన్నారు. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో అప్పటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ యాప